# శంషాబాద్‌లో అపర్ణా బొటిక్ మాల్

**వచ్చే 3–5 ఏళ్లలో 10 మాల్స్ నిర్మాణం లక్ష్యం ● ఈ ఏడాది కస్టమర్లకు 1000 గృహాల అప్పగింత ● 'సాక్షి రియల్టీ'తో అపర్ణా కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాకేశ్ రెడ్డి**





ఈట్.. షాప్.. మూవీ మల్టీప్లెక్స్ కం షాపింగ్ మాల్స్ సక్సెస్‌కు కారణాలివే. అయితే ఇన్నాళ్లూ ప్రధాన నగరాలకే పరిమితమైన ఈ మాల్స్‌లను ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాలకూ తీసుకెళ్లనుంది హైదరాబాద్‌కు చెందిన నిర్మాణ సంస్థ అపర్ణా కన్‌స్ట్రక్షన్స్. బడా షాపింగ్ మాల్స్ కాకుండా బొటిక్ తరహాలో మాల్స్‌ను నిర్మించనుంది. లక్ష చ.అ. లోపే బొటిక్ మాల్స్ ఉండటం దీని ప్రత్యేకత. ఫుడ్ కోర్ట్, మల్టీప్లెక్స్, షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్స్.. అన్నీ ఉంటాయిందులో! అపర్ణా కన్‌స్ట్రక్షన్స్ భవిష్యత్తు ప్రణాళికల గురించి కంపెనీ డైరెక్టర్ సి. రాకేశ్ రెడ్డితో 'సాక్షి రియల్టీ' ఇంటర్వ్యూ..

సాక్షి, హైదరాబాద్: నగరం, పట్టణం అనే తేడా లేకుండా వీకెండ్ వచ్చిందంటే చాలు కుటుంబంతో కలిసి సరదాగా గడపాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణవాసులకు కూడా షాపింగ్ మాల్స్ అనుభూతిని కల్పించాలనే ఉద్దేశంతో బొటిక్ తరహా మాల్స్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నాం. ఒకే చోట ఫుడ్, స్క్రీన్, షాపింగ్, గేమింగ్ వంటి అన్ని రకాల వసతులుంటాయి.

**శంషాబాద్‌లో తొలి బొటిక్ మాల్..**

త్వరలోనే శంషాబాద్‌లో తొలి బొటిక్ మాల్‌కు శ్రీకారం చుట్టనున్నాం. ఆ తర్వాత వరంగల్, కరీంనగర్, తిరుపతి, రాజమండ్రి వంటి ప్రాంతాల్లో నిర్మిస్తాం. రాజమండ్రి, వరంగల్‌లో స్థలాల అన్వేషణ పూర్తయింది. అభివృద్ధి పనులను ప్రారంభించాల్సి ఉంది. వచ్చే 3–5 ఏళ్లలో కోటిన్నర చ.అ.ల్లో, సుమారు 6–10 బొటిక్ మాల్స్‌ను నిర్మిస్తాం. అన్ని బొటిక్ మాల్స్‌ల్లో కలిపి 60–100 స్క్రీన్స్ అందుబాటులోకి తీసుకురావాలన్నది మా లక్ష్యం. ప్రస్తుతం నల్లగండ్లలోని అపర్ణా సరోవర్ జెనిత్ ప్రాజెక్ట్ ప్రాంతంలో 3.5 లక్షల చ.అ. రిటైల్ మాల్‌ను నిర్మిస్తున్నాం. అపర్ణా నుంచి తొలి మాల్ ఇదే.

**ఈ ఏడాది 600 గృహాల అప్పగింత..**

ప్రస్తుతం హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, బెంగళూరు మూడు ప్రాంతాల్లో కలిపి కోటి చ.అ.ల్లో పలు నివాస సముదాయ ప్రాజెక్ట్‌లు నిర్మాణంలో ఉన్నాయి. అమరావతిలో 10 లక్షల చ.అ., బెంగళూరులో 8 లక్షల చ.అ., హైదరాబాద్‌లో 82 లక్షల చ.అ.ల్లో ప్రాజెక్ట్‌లను నిర్మిస్తున్నాం. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో కోటిన్నర చ.అ.లలో ప్రాజెక్ట్‌లను నిర్మించాలని లక్ష్యించాం. ఈ ఏడాది ముగింపులోగా 50 లక్షల చ.అ. అభివృద్ధి, సుమారు 1000 గృహాలను నిర్మించి కొనుగోలుదారులకు అందించనున్నాం.

**పటాన్‌చెరులో 2 లే అవుట్స్..**

కంకర్‌పల్లిలోని మోకిలాలో వెస్టర్న్ మెడోస్ ఫేజ్-4ను ప్రారంభించనున్నాం. ఇందులో 1500 ప్లాట్లుంటాయి. ఏడాదిలో పటాన్‌చెరులో 2 వెంచర్లను అభివృద్ధి చేస్తాం. వీటిల్లో సుమారు 1200 ప్లాట్లొస్తాయి. గుండ్లపోచంపల్లిలోని కపోట తులిప్‌లో ఫేజ్-3ని ప్రారంభించనున్నాం. వీటితో పాటూ పటాన్‌చెరు, కొండాపూర్, పుప్పాలగూడ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌లను చేయనున్నాం.

**బంజారా లేదా జూబ్లీలో అపర్ణా వన్ 2.0**

షేక్‌పేటలో అల్ట్రా లగ్జరీ ప్రాజెక్ట్ అపర్ణా వన్‌ను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 3.6 మీటర్ల సీలింగ్ ఎత్తుండే ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లోనే అతి పొడవైన నివాస సముదాయం. బంజారాహిల్స్ లేదా జూబ్లీహిల్స్‌లో అపర్ణా వన్ తరహా ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తోంది.

- షేక్‌పేటలో 9 ఎకరాల్లో అపర్ణా వన్‌ను నిర్మిస్తోంది. 6 టవర్లు, 36 అంతస్తుల్లో మొత్తం 464 లగ్జరీ యూనిట్లుంటాయి. 2800 నుంచి 5000 చ.అ. మధ్య ఫ్లాట్ల విస్తీర్ణాలుంటాయి. ధర చ.అ.కు రూ.11,999. ఇటలీ, జర్మనీ వంటి దేశాల నుంచి ఫ్లోరింగ్, శానిటరీ ఉత్పత్తులు, ప్రధాన ద్వారాలను దిగుమతి చేసుకుంటున్నాం. ఇప్పటికే 25 శాతం అమ్మకాలు పూర్తయ్యాయి. బ్యాంకింగ్, ఐటీ, ఫార్మా, తయారీ రంగ కంపెనీల సీఈఓలు, ఎండీలు, సీనియర్ మేనేజర్లు కస్టమర్లుగా ఉన్నారు.


DTCP PLOTS
SHADNAGAR TOWN
T.L.P No. 03/2019/DTCPO/RR
with All Developments
EMI & Bank Loans Avail
DIRECT COMPANY OFFER
FREE Registration
SRI ANANDA
NILAYA ESTATES
Flat# 73/A, 2nd Floor, MasterBliss Apts, Shivabagh Colony, Ameerpet, Hyd.
Free Site Visit: 7995123999

వెంచర్ క్లోజింగ్ ఆఫర్
ఒక ప్లాటు కొన్నవారికి
25% Discount
• షాద్ నగర్ టౌన్‌కు దగ్గర
• NH-44 కు అతి దగ్గరలో
• DTCP లే అవుట్
TLP No. 22/2018/HRO/H1
• RTC Bus Road ఫేస్
• 147, 183, 220 చ.గజాల ప్లాట్లు
ఫ్రీ రిజిస్ట్రేషన్
EMI సౌకర్యం
ఫ్రీ సైట్ విజిట్
9949695027
9949535957

MK
GO
GARDEN
hmd
Growing Glob
LP N
110/LO/Plg/H
91